## 'జుక్కల్‌లో ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానే.. '

నిజాంసాగర్, నవంబర్ 1: జుక్కల్ చౌరస్తాలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభను విజయవంతం చేసినందుకు ఓటర్లతోపాటు బీఆర్ఎస్ శ్రేణులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డితోపాటు మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నిజాంసాగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని, జుక్కల్‌లో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. గత ఎన్నికల్లో 36వేల మెజారిటీతో బీఆర్ఎస్ గెలిస్తే, ఈ ఎన్నికల్లో 72వేల మెజారిటీ వస్తుందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మనోహర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్ గౌడ్, నాయకులు నారాయణ, సత్యనారాయణ, రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

### పోస్టర్ల ఆవిష్కరణ..

జుక్కల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాయలంలో బుధవారం 'ఓట్ ఫర్ కార్, షిండేను గెలిపిద్దాం.. జుక్కల్ అభివృద్ధిని కొనసాగిస్తాం..' అనే పోస్టర్లను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాధవ్ రావుదేశాయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ హయాంలో జుక్కల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నీలూపటేల్, సాయాగౌడ్, సొసైటీ చైర్మన్ శివానంద్, నాయకులు, సర్పంచులు రాములు సేట్, కపిల్ పాటిల్, కిషన్ పవార్, రవిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

తాడ్వాయి, నవంబర్ 1: మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో మంగళవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారని పార్టీ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన గడ్డం సాయిరెడ్డి, గంగారెడ్డి, అల్లూరి గంగారెడ్డి, జంగం సంగారెడ్డి, అడ్డి సాయిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారని అన్నారు.



సదాశివనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



క్రిష్ణాజివాడి గ్రామంలో..

# మ్యానిఫెస్టోను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం

**ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు**

సదాశివనగర్/ తాడ్వాయి/ పెద్దకొడప్‌గల్/ రామారెడ్డి, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. సదాశివనగర్, తాడ్వాయి, రామారెడ్డి, పెద్దకొడప్‌గల్ మండలాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం కొనసాగింది.

సదాశివనగర్‌లో సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బంజే విజయా శివకుమార్, ఉప సర్పంచ్ వంకాయల రవి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు కోతి బాల్‌రెడ్డి, సున్నం రాజయ్య, ఢాకయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆస మహేశ్, పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి మండలంలోని ఎర్రాపహడ్, క్రిష్ణాజివాడి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ జాజాల సురేందర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింహులు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాంరెడ్డి, నాయకులు గోపాల్ రావు, నర్సారెడ్డి, సంజీవులు, రఘుపతిరెడ్డి, జలంధర్‌రెడ్డి, మహిపాల్, బాల్‌చంద్రం, కృష్ణమూర్తి, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ మండలంలోని చిన్న తక్కడ్ పల్లి గ్రామంలో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా షిండేను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ అశోక్ పటేల్ నాయకులు ఎన్ఎం బాల్‌రాజ్, నర్సు పటేల్ తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో పార్టీ మండలాధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఎమ్మెల్యేగా సురేందర్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ సంజీవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భానూరి నర్సారెడ్డి, నాయకులు తుపాకుల రాజేందర్, పడిగెల శ్రీనివాస్, ల్యాగల మహిపాల్, ఉసికె సాయిలు, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



రామారెడ్డిలో..



పెద్దకొడప్‌గల్ మండలంలోని చిన్నతక్కడ్‌పల్లిలో ఎల్ ఈడీ స్క్రీన్ల ద్వారా ప్రచారం

### పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీవో

గాంధారి, నవంబర్ 1: మండలంలోని మాతు సంగెం, పేట్ సంగెం, గుర్జాల్, బ్రాహ్మణ్‌పల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు రోజాశ్రీ, సింధు తదితరులు ఉన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 1: ఎల్లారెడ్డి పట్టణంలోని జీవదాన్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూములను కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్ బుధవారం పరిశీలించారు. మొదట పట్టణంలోని రిటర్నింగ్ కార్యాలయాన్ని పరిశీలించిన వారు అక్కడ అధికారులతో మాట్లాడారు. అనంతరం జీవదాన్ పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, అడిషనల్ కలెక్టర్‌లు అక్కడ ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్ సురేశ్ ఇతర అధికారులతో మాట్లాడారు. నవంబర్ 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే నామినేషన్ల ప్రక్రియ, అనంతరం నిర్వహించే ఎన్నికల గురించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిలో స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

## పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

ఎల్లారెడ్డి, నవంబర్ 1: త్వరలో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డిలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 8న ప్రధాని మోదీని వరంగల్‌లో నిర్వహించిన సభలో కలిసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి పత్రం అందజేశామని చెప్పారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభకు ప్రధానిని ఆహ్వానించామని చెప్పారు. సభకు హాజరై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరామని అన్నారు. సమావేశంలో నాయకుడు కంతి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

### చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

సదాశివనగర్, నవంబర్ 1: మండలంలోని దగ్గి స్టేజీ వద్ద జాతీయ రహదారిపై సదాశివనగర్ సీఐ రామన్, ఎస్సై రాజు ఆధ్వర్యంలో బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను వాహనదారులు పాటించాలని వారు సూచించారు. అక్రమంగా డబ్బులు తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### రామారెడ్డిలో ఫ్లయింగ్ స్క్వాడ్..

రామారెడ్డి, నవంబర్ 1: రామారెడ్డిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం బుధవారం తనిఖీలు చేపట్టింది. బృందం అధికారి జెట్టి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. రథాలగైని, బండకొమ్ము, ప్రధాన రహదారిపై నిర్వహించిన ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ దేవరాజు, పోలీసు సిబ్బంది అజార్ తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలు చేయడం నేరం

ఎల్లారెడ్డి, నవంబర్ 1: బాల్య వివాహాలు చేయడం నేరమని, వాటిని అడ్డుకోవడం అందరి బాధ్యత అని జిల్లా బాలల సంరక్షణ అధికారి మోహన్ అన్నారు. ఎల్లారెడ్డిలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడైనా 18 ఏండ్లలోపు బాలికలకు వివాహం జరిగితే వెంటనే 1091కు ఫోన్ చేయాలని చెప్పారు. బాలలను పనిలో పెట్టుకోవడం నేరమని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ సాయిబాబా, ఉపాధ్యాయులు శశిశంకర్, నాగరాజు, అంజిలప్ప, గంగాప్రసాద్, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.